TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 92 | మంగళవారం 19-11-2024 | పేజీలు : 5 | వెల :4/-



## మోదీ కోవర్టుల అడ్డాగా
# మహారాష్ట్ర
### ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి

- అర్థిక రాజధానిని విద్రోహులు అడ్డగా మార్చింది అయనే
- 11 ఏళ్ల మోదీ పాలనలో ఒక్క సక్సెస్ స్టోరీ కూడా లేదు
- పుణే ఏన్నికల ప్రచారంలో మోడీపై రేవంత్ రెడ్డి గరం గరం

పుణే %-% పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని ఎద్దేవా చేశారు . ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయని.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు.మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో నేడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారుమోడీకిపదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయగాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని% మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం..అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకువస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోదీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు.ఇక మోదీ పాలనలో 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. దేశంలోనే అత్యధికంగా మహారాష్ట్రలోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.%ొ% ఈ విషయంపై ప్రధానమంత్రి మాట్లాడరు..? అని ప్రశ్నించారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు 2 కోట్ల ఉద్యోగాలపై లోక్‌సభలో ప్రశ్నించా అన్నారు. కేవలం 7.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని సమాధానం ఇచ్చారన్నారు. అంటే పదకొండేళ్ల పాలనలో ఒక్క శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. రైతులు, ే

## అమెరికాలో మన విద్యార్థులే ఎక్కువ

- 3.3 లక్షల మందితో టాప్
- చైనాను వెనక్కి నెట్టి కొత్త రికార్డు
- విదేశీ ప్రతిభకు యుఎస్ గాలం
- వర్సిటీల్లో సానుకూలత కీలకం



న్యూఢిల్లీ : ప్రస్తుతం అమెరికాలో 3.3 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు ఉన్నారు. వీరు పలు ఉన్నతస్థాయి విద్యలు అభ్యసిస్తున్నారు. ఈ విధంగా అమెరికాకు అత్యధిక సంఖ్యలో విదేశీ విద్యార్థులను పంపిస్తోన్న రికార్డు భారతదేశానిదే అయింది. 15 సంవత్సరాల్లో ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు అత్యధిక సంఖ్యలో భారతీయ విద్యార్థులు అమెరికాలో ఉన్నారు. ఈ విషయం సోమవారం వెల్లడైన ఓపెన్ డోర్స్ రిపోర్టు 2024తో స్పష్టం అయింది. అంతకు ముందు ఏడాది అంటే 202223లో అమెరికాలో చైనా విద్యార్థుల సంఖ్య అత్యధికంగా ఉంది. తరువాతి స్థానంలో ఇండియా నిలిచింది. ఇప్పుడు చైనా రెండో స్థానంలోకి వెళ్లిందని నివేదికతో స్పష్టం అయింది. అమెరికాలోని మొత్తం విదేశీ విద్యార్థులలో భారతీయ విద్యార్థులు 29 శాతం వరకూ ఉన్నారని పేర్కొన్న ఈ నివేదిక వివరాలను యుఎస్ ఎంబసీ వెల్లడించింది. అమెరికాలో విద్యా సంవత్సరం సెప్టెంబర్ నుంచి ఆరంభమై మే వరకూ ఉంటుంది.ఇటీవలికాలంలో అమెరికాకు పెద్ద ఎత్తున భారతీయ విద్యార్థులు వెళ్లుతున్న పరిణామం కీలకం అయింది. అంతకు ముందు ట్రంప్ తరువాతి బైడెన్ హయాంలో కూడా భారతీయ విద్యార్థులు చలో అమెరికా అంటున్నారు. తాజా నివేదిక ప్రకారం ఇప్పుడు అమెరికాలో ఉన్న మన స్టూడెంట్స్ సంఖ్య అత్యధికంగా 3,31,602కు చేరింది. అంతకు ముందటి 2,68, 923తొ పోలిస్తే ఇది 23 శాతం ఎక్కువ. ఇక అమెరికాలోని ఇతర దేశాల విద్యార్థుల సంఖ్య లో ఇప్పుడు చైనా విద్యార్థుల సంఖ్య 2,77,398గా ఉంది. తరువాత దక్షిణ కొరియా 43,149, కెనడా 28,998, తైవాన్ 23,157గా ఉంది. 2008 /2009 నుంచి చూస్తే ఇప్పుడు మన విద్యార్థులదే పై చేయి అయింది. ఇప్పుడు తమ దేశంలో భారతీయ విద్యార్థుల సంఖ్య ఆల్‌టైం రికార్డు అని అమెరికా ఎంబసీ తెలిపింది.ఇక అమెరికాకు భారతదేశం నుంచే ఎక్కువ మంది మాస్టర్స్ , పిహెచ్‌డి స్థాయి చదువులకు వెళ్లుతున్నారు. ఇండియన్ గ్రాడ్యుయేట్ సంఖ్య ఇప్పుడు 19 శాతం పెరిగింది. మొత్తం మీద 1,96,567కు ఎగబాకింది. అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య 13 శాతం పెరిగింది. దాదాపు 40 మంది వరకూ ఈ కోర్సులలో ఉన్నారు. అయితే నాన్ డిగ్రీ స్టూడెంట్స్ సంఖ్య ఇప్పుడు 28 శాతం తగ్గింది. ఈ కేటగిరిలో 1426 మంది వరకూ ఉన్నారు. అంతర్జాతీయ స్థాయి చదువులు , ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థుల చదువుకు సంబంధించి ఆరంభమైన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ వీక్ (ఐఇడబ్లు) ప్రారంభం నేపథ్యంలో ఈ ఓపెన్ డోర్స్ రిపోర్టు వెలువడింది.అంతర్జాతీయ విద్యా సంస్థ (ఐఐఇ) ఈ కీలక నివేదికను ప్రచురించింది. అమెరికాలో విద్యార్థుల స్థితిగతులు, ఏ దేశం నుంచి ఎక్కువగా విద్యార్థులు అక్కడికి వెళ్లుతున్నారు.? అనేది 1919 నుంచి ఈ సంస్థ తమ

## పాత్రికేయులు 'బానిసలు': రాహుల్ గాంధీ



ముంబయి: జర్నలిస్టులు తమ యజమానుల 'బానిసలు' అని మహారాష్ట్రలో జరిగిన ర్యాలీలో ప్రతిపక్ష నేత (ఎల్‌ఓపి) రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ముంబై ప్రెస్ క్లబ్ ఆందోళన వ్యక్తం చేసింది.మహారాష్ట్రలోని అమరావతిలో ఎన్నికల ర్యాలీలో, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ వర్కింగ్ జర్నలిస్టులపై విపరీతమైన వ్యాఖ్యలు చేశారు. వారు అధికారిక పాలనకు కట్టుబడి ఉన్నారని , వారిని తమ యజమానుల బానిసలుగా ముద్రవేశారు. జర్నలిస్టుల దుస్థితి గురించి ఆందోళన చెందుతూనే, అతని వ్యాఖ్యలు క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆ ప్రకటన పేర్కొంది. ముంబై ప్రెస్ క్లబ్ రాహుల్ గాంధీని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లకు గల కారణాలను ఆలోచించాలని కోరింది.రాహుల్ గాంధీ నిజంగా జర్నలిస్టుల దుస్థితిని పరిష్కరించాలనుకుంటే, బహుశా అతను తన విమర్శలను మీడియా యజమానుల వైపు , పరిశ్రమలోని నిర్మాణ సమస్యల వైపు మళ్లించాలి. ఎప్పటినుంచో ఉన్న తొలగింపు బెదిరింపు, నిరుద్యోగ జర్నలిస్టుల అధిక సరఫరా గమనించాలంది.పాలక పక్షాలు, మీడియా యజమానులు లేదా ఇతర శక్తులు జర్నలిస్టుల హక్కుల ఉల్లంఘనకు వ్యతిరేకంగా నిలకడగా నిలుస్తున్నట్లు ముంబై ప్రెస్ క్లబ్ నిర్ధారించింది. "కాబట్టి, మేము వర్కింగ్ జర్నలిస్టుల పట్ల ప్రతిపక్ష నాయకుడి వైఖరిని తీవ్రమైన ఆందోళన కలిగించే అంశంగా చూస్తాము. నిర్మాణాత్మక సంభాషణ , జవాబుదారీతనం, కొట్టివేసే వ్యాఖ్యలు కాదు, మీడియాకు , ప్రజాస్వామ్యానికి అర్హమైనది, "అని ప్రకటన పేర్కొంది.

## అవును నేను గులామ్‌నే..



హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పెద్ద తేడా ఏమీలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనతో ఎలాంటి మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ నేతల గాలి మాటలతో ప్రజలు విసిగిపోయారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ లీడర్ల గాలి మాటలతో ప్రజలు విసిగిపోయారని కిషన్‌రెడ్డి అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని ఫైర్ అయ్యారు. రెండు పార్టీల నేతల మాటలు జుగుప్సాకరంగా ఉన్నాయని.. బాధ్యతారహితంగా ఇరు పార్టీల నేతలు రాష్ట్ర రాజకీయాలను కలుషితం చేస్తున్నారని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు. అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీయించిందని ఫైర్ అయ్యారు. ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకుండా అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఇటలీకి గులాంలని.. తాను ఎవరికీ గులాం కాదని కిషన్‌రెడ్డి అన్నారు. భారతీయులకు మాత్రమే తాము గులాములన్నారు.. వ్యక్తిగతంగా బురదచల్లే ప్రయత్నం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్నాయని మండి పడ్డారు. తాత్కాలికంగా ప్రజలు వారికి జై కొట్టవచ్చు కానీ ఎక్కువసార్లు ప్రజలను ఎవరు మోసం చేయలేరన్నారు. నిర్మాణాత్మకమైన రాజకీయాలు చేసే వారికే ప్రజలు అండగా ఉంటారని చెప్పారు. తెలంగాణలో ఉన్నంత దిగజారుడు రాజకీయాలు మరే రాష్ట్రంలో లేవన్నారు. మూడు వందల రోజులు పూర్తయినా.. హామీల అమలు

మిగతా 2లో

## రాహుల్‌జీ మీ రేవంత్ గిరిజనులపై జరుపుతున్న దమనకాండ కనిపించడం లేదా



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీలో విలేకరుల సమావేశం నిర్వహించి లగచర్ల ఘటనతోపాటు రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై స్పందించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా లగచర్ల గ్రామంలోని బాధితుల కష్టాలు.. రేవంత్ ప్రభుత్వ దుర్మార్గపు చర్యను బాధితులతో మాట్లాడించి వివరించారు. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి రాహుల్ గాంధీ పదే పదే ప్రస్తావిస్తారు. తెలంగాణలో గిరిజనులపై రేవంత్ సర్కార్ దమనకాండ రాహుల్ గాంధీకి కనిపించటం లేదా? అని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో గిరిజన మహిళలు ఏ విధంగా ఆవేదన చెందుతున్నారో వాళ్ల మాటల్లోనే విను అని వివరించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎంతో పురోగతి సాధించిన తెలంగాణలో ఇవ్వాళ అరాచకం నడుస్తోందన్నారు. మణిపూర్ లో హింస, యూపీ హాస్పిటల్ లో చిన్న పిల్లల మృతి, ముంబైలో ధారావి ప్రజల బాధను మీడియా ప్రజలకు చూపిస్తోంది. కానీ తెలంగాణలో గిరిజనులపై అంతకంటే ఏమాత్రం తక్కువ కాకుండా అరాచకాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు రైతులను బెదిరిస్తూ, చేస్తున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. పోలీసులు రేవంత్ రెడ్డి కి ప్రైవేట్ సైన్యం గా వ్యవహరిస్తున్నారన్నారు.గిరిజనులపై దౌర్జన్యాలు

మిగతా 2లో

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం19 నవంబర్ 2024

# మోదీ కోవర్ట్ ల అడ్డాగా మహారాష్ట్ర



ఎదలు, ఉద్యోగాల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇచ్చిన హామీలంటిన్నిలో విఫలమైన నరేంద్ర మోదీ తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ ల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. %తెలంగాణ ముఖ్యమంత్రి హెూదాలో తాను సవాల్ విసురుతున్నా అన్నారు. కేంద్ర మంత్రి లేదా కేంద్ర ఉన్నతాధికారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసి తెలంగాణకు పంపాలని తెలిపారు. వాళ్లకు వివరాలు ఇస్తాం అవసరమైతే వారి విమాన ఖర్చులు తామే భరిస్తామన్నారు. తెలంగాణాలో తాను అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ. 18 వేల కోట్లు వేసి రుణ మాఫీ చేశామన్నారు %ొ% ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు.. ఎల్బీ నగర్ స్టేడియంలో స్వయంగా తాను నియామక పత్రాలు అందించా అన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయణించే అవకాశం కల్పించామన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ. 400 కే గ్యాస్ సిలిండర్..స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ. 400 గ్యాస్ సిలిండర్‌ను రూ. 1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ. 500కే సిలిండర్ ఇస్తున్నామని, %ొ% 50 లక్షల కుటుంబాలు రూ. 500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో తాము రూ. 10 లక్షలకు పెంచాం%ొ%పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. తమ గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలని అన్నారు .,.. మోదీ వి భారతీయ జుటా పార్టీ గ్యారంటీలని ఎత్తి చూపారు.. బీజేపీ నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతా అన్నారు. మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి%ొ% తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

# రాహుల్‌జీ మీ రేవంత్ గిరిజనులపై జరుపుతున్న దమనకాండ కనిపించడం లేదా

కనిపించడం లేదా..మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీని అడుగుతున్నాం. తెలంగాణలో గిరిజనులపై జరిగిన అఘాయిత్యాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. తెలంగాణలో చిన్న పిల్లలు పిలిచినా వస్తా అని చెప్పిన రాహుల్ గాంధీకి ఎందుకు ఇవ్వాళ గిరిజన మహిళ అక్రందనాలు వినిపించటం లేదని దుయ్యబట్టారు. గిరిజనులపై పోలీసుల దమనకాండ సంఘటనపై రాహుల్ గాంధీ, మోడీ ఎందుకు స్పందించటం లేదని అడిగారు. దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉంది. ఇక్కడ జరిగే ఆకృత్యాలపై స్పందించాలనే విషయాన్ని ప్రధాని మరిచిపోయారా? ఎందుకు ఇప్పటి వరకు స్పందించటం లేదు. అంటే లగచర్ల లో రైతులు చనిపోయే వరకు స్పందించారా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై కచ్చితంగా ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, ఖర్గే కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పార్లమెంట్ లో బీజేపీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడాలి. రాజ్యసభలో కచ్చితంగా మేము ఈ అంశాన్ని ప్రస్తావిస్తామన్నారు. జాతీయ మీడియా కూడా తెలంగాణలో జరుగుతున్న అరాచకాలు, దమన కాండను చూపించాలన్నారు. భూములు ఇవ్వమని రైతులు చెబితే ఇంత జులుం చేస్తారా? అని అన్నారు. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని.. కాంగ్రెస్ భూ సేకరణ చట్టం తెచ్చింది. కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ. 60 లక్షలు అయితే రూ. 8 లక్షలు కూడా ఇవ్వటం లేదన్నారు. తెలంగాణలో బీసీలు, గిరిజనులు, దళితులు పోరాటం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇప్పుడైనా మీ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలని పిలిచి హెచ్చరించండి అని అన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎంగా మారిందని ప్రధాని మోడీ అంటారు. కానీ ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదన్నారు. తెలంగాణలో గరీబులు, పేదల పక్షాన బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారు.. కాంగ్రెస్ ఆకృత్యాలపై ప్రతిపక్షాలుగా బీఆర్ఎస్, బీజేపీ మాట్లాడాల్సి ఉంది. కానీ బీజేపీ అసలు ప్రజల సమస్యలపై మాట్లాడటం లేదన్నారు. కేసీఆర్ మూఢ నమ్మకాలు నమ్ముతారని గతంలో ఇదే రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఇప్పుడు వాస్తు పేరుతో సచివాలయం గేట్ మార్చుతున్నాడు.

# వైద్య నిపుణులపై నేరాల కట్టడికి ప్రత్యేక కేంద్ర చట్టం అనవసరం

### చిన్న నేరాలపై చర్యకు రాష్ట్ర చట్టాలు చాలు

### తీవ్ర నేరాలను బిఎన్ఎస్‌తో అరికట్టవచ్చు

### జాతీయ టాస్క్ ఫోర్స్ సిఫార్సు



న్యూఢిల్లీ : ఆరోగ్య సేవ వృత్తి నిపుణులపై నేరాల కట్టడికి ప్రత్యేక కేంద్ర చట్టం ఏదీ అవసరం లేదని, దైనందిన చిన్న నేరాలపై చర్యకు రాష్ట్ర చట్టాల్లో తగిన నిబంధనలు ఉన్నాయని, తీవ్ర నేరాలపై చర్యకు భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)ను ఉపయోగించవచ్చునని జాతీయ టాస్క్ ఫోర్స్ (ఎన్‌టిఎఫ్) సిఫార్సు చేసింది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ వైద్య కళాశాల. ఆసుపత్రిలో ఒక పిజి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం నేపథ్యంలో వైద్య వృత్తి నిపుణుల రక్షణ, భద్రతకు అనుసరించవలసిన విధి విధానాల రూపకల్పనకు సుప్రీం కోర్టు ఆగస్టు 20న ఎన్‌టిఎఫ్‌ను ఏర్పాటు చేసింది. ఎన్‌టిఎఫ్ తన నివేదికలో పలు సిఫార్సులు చేసింది. ఆరోగ్య సేవ ప్రొఫెషనల్స్‌పై దౌర్జన్య సంఘటనల కట్టడికి 24 రాష్ట్రాలు ఇప్పటికు చట్టాలు చేశాయని, 'ఆరోగ్య సేవ సంస్థలు', 'మెడికల్ ప్రొఫెషనల్స్' పదాలను కూడా అవి నిర్వచించాయని ఎన్‌టిఎఫ్ తన నివేదికలో తెలియజేసింది. మరి రెండు రాష్ట్రాలు ఈ విషయమై తమ బిల్లులను ఇప్పటికే ప్రవేశపెట్టినట్లు ఎన్‌టిఎఫ్ తెలిపింది. చాలా వరకు రాష్ట్ర చట్టాలు చిన్న నేరాలకు వర్తిస్తాయని, వాటికి శిక్షలు నిర్దేశిస్తాయని, ఇక పెద్ద నేరాలను బిఎన్ఎస్ పరిధిలోకి తగిన రీతిలో తీసుకువచ్చారని ఎన్‌టిఎఫ్ తన సిఫార్సుల్లో పేర్కొన్నది. 'దైనందిన చిన్న నేరాలకు వర్తించే తగినన్ని నిబంధనలు రాష్ట్ర చట్టాల్లో ఉన్నాయని తెలియవచ్చింది. పెద్ద నేరాలను బిఎన్ఎస్‌తో కట్టడి చేయవచ్చు. అందువల్ల ఆరోగ్య సేవ వృత్తి నిపుణులపై నేరాల నియంత్రణకు ప్రత్యేక కేంద్ర చట్టం అవసరం లేదు' అని ఎన్‌టిఎఫ్ తన నివేదికలో వివరించింది. వైద్య వృత్తి నిపుణుల రక్షణకు ప్రత్యేక శాసనం లేని రాష్ట్రాల్లో బిఎన్ఎస్ 2023 నిబంధనలను వారిపై దౌర్జన్య సంఘటనల నియంత్రణకు వెంటనే ఉపయోగించవచ్చునని టాస్క్ ఫోర్స్ సిఫార్సు చేసింది. కేంద్రం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఎన్‌టిఎఫ్ నివేదికను పొందుపరచింది. తన సిఫార్సులను స్వల్ప కాలిక, మధ్య కాలిక, దీర్ఘ కాలిక చర్యలుగా విభజించినట్లు ఎన్‌టిఎఫ్ తన సమగ్ర నివేదికలో తెలియజేసింది. ఆరోగ్య సేవ సంస్థల్లో భద్రత కమిటీ ఏర్పాటుతో సహా తగిన భద్రత ఉండేలా చూసేందుకు శిక్షణ పొందిన భద్రత సిబ్బందిని మోహరించాలని, స్థానిక పోలీసులతో వారు సమన్వయం చేసుకోవాలని ఎన్‌టిఎఫ్ స్పష్టం చేసింది. ఆరోగ్య సేవ సంస్తల పరిమాణం, స్వభావం బట్టి నిఘా కోసం తగిన సంఖ్యలో సిసిటివిలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఎన్‌టిఎఫ్ సిఫార్సు చేసింది.

# మిలిటరీ అణ్వస్త్ర బలం 'అపరిమితంగా' పెంపు



సియోల్ : అమెరికా నేతృత్వంలో వస్తున్న బెదరింపులను ఎదుర్కొనడానికి తన మిలిటరీ అణ్వస్త్ర కార్యక్రమాన్ని 'అపరిమితం'గా విస్తరించాలన్న తన పిలుపును ఉత్తర కొరియా నియంత కిమ్ జాంగ్ ఉన్ పునరుద్ఘాటించినట్లు సోమవారం తెలియవచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి వాషింగ్టన్‌పై కిమ్ తొలిసారిగా ప్రత్యక్షంగా విమర్శలు సంధించారు. దక్షిణ కొరియాతో అమెరికా తన అణ్వస్త్ర ప్రతిఘటన వ్యూహాలను పెంచుతున్నందుకు, జపాన్‌తో కూడి మూడు విధాల సైనిక సహకారాన్ని పటిష్ఠం చేస్తున్నందుకు కిమ్ శుక్రవారం సైనిక అధికారులతో సమావేశంలో యుఎస్‌ను ఆక్షేపించారు.

ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచుతున్న, అస్థిరతను సృష్టిస్తున్న 'ఆసిన్ నాటో'గా ఆ సహకారాన్ని కిమ్ అభివర్ణించారు. సుదీర్ఘంగా సాగుతున్న రష్యన్ దురాక్రమణకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు కూడా అమెరికాను కిమ్ విమర్శించారు. మాస్కోపై పోరు సాగించేందుకు తమ 'షాక్ దళాలు'గా వాషింగ్టన్, దాని పాశ్చాత్య మిత్ర దేశాలు ఉక్రెయిన్‌ను ఉపయోగించుకుంటున్నాయని, యుఎస్ సైన్యం ప్రభావంపరిధిని విస్తరిస్తున్నాయని ఆయన దుయ్యబట్టారని ఉత్తర కొరియా అధికార కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ(కెసిఎన్ఎ) తెలియజేసింది. రష్యాతో తన దేశ సంబంధాలకు కిమ్ ఇటీవలి మాసాల్లో ప్రాధాన్యం ఇస్తుండడం గమనార్హం.

## అమెరికాలో మన విద్యార్థులే ఎక్కువ

వార్షిక గణాంకాల నివేదికతో వెలువరిస్తోంది. 1972 నుంచి ఈ సంస్థకు ఈ విషయంలో అమెరికాకు చెందిన విద్యా సాంస్కృతిక వ్యవహారాలఅధికారిక విభాగం సహకరిస్తోంది. ఓపెన్ డోర్స్ పేరిట వెలువడే ఈ నివేదిక క్రమంలో అమెరికాలో విద్యకు ఇతర దేశాల నుంచి వచ్చే విద్యార్థుల సదవకాశాలు ఇతర పరిస్థితుల విశ్లేషణ జరుగుతోంది.ఏగా తమ రాయబార కార్యాలయం ద్వారా ఈ పరిస్థితిని అమెరికా ఎప్పటికప్పుడు ప్రచారం చేసుకుంటూ తమ దేశానికి ఎక్కువగా విదేశీ విద్యార్థులను రాబట్టుకొంటోంది. ఇందులో ప్రత్యేకించి చైనా, ఇండియా విద్యార్థులకు పెద్ద సీటు వేస్తున్నారు. ఇటీవలి కాలంలో బ్రిటన్‌లో ఆర్థిక పరిస్థితి , అక్కడి వర్శిటీలకు గ్రాంట్లు తగ్గడం, కొన్ని ప్రాంతాల్లో వలస వ్యతిరేక వాద ఘర్షణలు, ఇక కెనడాలో భారత వ్యతిరేక వంటివాటి పరిణామాలతో భారతీయ విద్యార్థులు ఎక్కువగా అమెరికా వర్శిటీల ద్వారాలు దాటుకుని వెళ్లుతున్నారని, ఈ క్రమంలో ఇప్పుడు చైనాతో పోలిస్తే ఎక్కువ మంది భారతీయ స్టూడెంట్స్ అక్కడ ఉన్నారనే విషయం ట్రంప్ తిరిగొస్తున్న దశలో మరింత స్పష్టం అయింది.

## అవును నేను గులామ్‌నే..

చేయగలరా? అని ప్రశ్నించారు. అలాగే, బీఆర్ఎస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదని కామెంట్స్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతో ఎలాంటి మార్పు రాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పాలన సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు మధ్య తేడా ఏమీ లేదని కిషన్‌రెడ్డి కామెంట్ చేశారు.

## అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్.. శబరిమలకు అదనపు విమాన సర్వీసులు.. వివరాలు ఇదిగో



ఇటీవలే కేరళలోని శబరిమల ఆలయం తెరచుకుంది. మండల మకరవిళక్కు సీజన్‌లో భాగంగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆయా విమాన సంస్థలు అదనపు సర్వీసులు నడిపేందుకు ముందుకొచ్చాయి. %కేరళలోని అయ్యప్ప స్వామి ఆలయం శబరిమల దివ్యక్షేత్రాన్ని ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు దర్శించుకుంటారు. ప్రధానంగా డిసెంబర్ %–% జనవరి నెలల్లో జరుగుతున్న మండల మకరవిళక్కు పూజల సమయంలో భక్తుల సంఖ్య బాగా ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో, వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు ప్రభుత్వం, విమానయాన సంస్థలు అదనపు విమాన సర్వీసులు ప్రకటించాయి. శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది. ప్రత్యేకంగా సంక్రాంతి, మకరవీధి పూజలు సమయంలో భక్తుల తాకిడి ఒక పెద్ద సవాలుగా మారింది. దీంతో, ప్రభుత్వాలు, విమానయాన సంస్థలు భక్తుల రవాణాకి అదనపు విమాన సర్వీసులు అందించాలని నిర్ణయించాయి. ఈ అదనపు విమాన సర్వీసులు శబరిమల దర్శనానికి వచ్చే భక్తులకు ఒక గొప్ప పరిష్కారంగా మారాయి. భక్తులు, విమాన సేవల ద్వారా త్వరగా తమ లక్ష్యానికి చేరుకోగలుగుతున్నారని అభిప్రాయపడుతున్నారుశబరిమలై భక్తుల సౌకర్యార్థం చెన్నై నుంచి కొచ్చికి రోజుకు ఎనిమిది విమానాలు నడుపుతున్నట్టు విమానాశ్రయ అధికారులు పేర్కొన్నారు. చెన్నై నుంచి నడిచే ఎనిమిది విమానాలతో పాటు బెంగళూరు నుంచి చెన్నైకి వచ్చే మూడు విమానాలు కొచ్చి వరకు పొడిగించారు. జనవరి 25వ తేదీ వరకు ఇది అమల్లో ఉంటుంది. అలాగే ఎయిరిండియా ఎక్స్ప్రెస్, ఇండిగో, స్పైస్ జెట్ సంస్థలు చెన్నై నుంచి కొచ్చికి విమాన సేవలందిస్తాయి. కాగా మండల సీజన్ డిసెంబర్ 26 వరకు కొనసాగుతుంది. వచ్చేనెల 30 నుంచి మొదలయ్యే మకరవిళక్కు సీజన్ 2025 జనవరి 20 వరకు కొనసాగుతుంది. అప్పుడు కూడా మండల దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాములు భారీగా తరలివస్తారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో విమాన సంస్థలు కూడా అదనపు సర్వీసులు నడిపేందుకు రెడీ అవుతున్నాయి.

## క్రిమినల్ ఆచూకీ చెప్పండి.. పోలీసుల పావలా రివార్డు అందుకోండి.. ఎక్కడంటే




ఈ సంఘటన నిజంగా ప్రత్యేకమైనది.. అదే సమయంలో హాస్యభరితమైనది. అయితే దీని వెనుక రాజస్థాన్‌లోని భరత్‌పూర్ పోలీసుల వ్యూహం ప్రతిబింబిస్తుంది. ఒక నేరస్తుడిని పట్టుకుంటే 25 పైసలు రివార్డు ప్రకటించింది. దీనికి ప్రధాన కారణం నేరస్థుడిని కించపరచడమే.. ఇదే తమ లక్ష్యం అని పోలీసులు చెబుతున్నారు. ఓ భయంకరమైన నేరస్థుడిని పట్టుకునేందుకు ఓ రాష్ట్రానికి చెందిన పోలీసులు సరికొత్త పథకాన్ని రచించారు. ప్రస్తుతం పోలీసుల చర్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. నేరస్తుడిని పట్టుకుంటే పోలీసులు ఇచ్చే ప్రైజ్ మనీ వింటే షాక్ అవుతారు. రాజస్థాన్‌లోని భరత్‌పూర్ పోలీసులు తన సోషల్ మీడియా పోస్ట్‌లలో ఒక నేరస్థుడికి 25 పైసల రివార్డ్‌ను పెట్టారు. ఇది నిజం.. భరత్‌పూర్ పోలీసుల పెట్టిన ఈ పోస్ట్‌పై ఫన్నీ కామెంట్‌ల వర్షం కురుస్తోంది. ఈ నేరస్తుడు మీరు పెట్టిన ఈ రివార్డ్ మనీ గురించి తెలిస్తే.. ఆ బాధను భరించలేక లొంగిపోతాడని ప్రజలు ఫన్నీగా కామెంట్ చేస్తున్నారు.

నవంబర్ 15న ఏ%దీప్తుథీఫ్జూబతీూశ్రీఅఎవ% హ్యాండిల్‌తో భరత్‌పూర్ పోలీసులు ఒక ట్వీట్ చేసారు. ఇది ప్రస్తుతం ముఖ్యాంశాలలో ఒక భాగమైంది. వాస్తవానికి భరత్‌పూర్‌లోని లఖన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఖుబీరామ్ జాట్ అనే వ్యక్తిపై అనేక తీవ్రమైన కేసులు నమోదయ్యాయి. మై నివాసి ఖుబీరామ్ ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చే.. ఈ వ్యక్తి జాడని తెలియజేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతేకాదు ఇతడిని పట్టించిన వారికి 25 పైసలు రికార్డ్ ని అందించనున్నామని వెల్లడించారు. ఈ ప్రైజ్ మనీ చూసి జనాలు ఆలోచనలో పడ్డారు.

సంఘటనకు నిజంగా ప్రజల్లో ఓ రేంజ్ లో స్పందన వచ్చింది. దీని వెనుక భరత్‌పూర్ పోలీసుల వ్యూహం ప్రతిబింబిస్తుంది. 25 పైసలు రివార్డు ప్రకటించిన భరత్‌పూర్ పోలీసుల సోషల్ మీడియా పోస్ట్ ను లక్షలాది మంది వీక్షించారు. అదే సమయంలో ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ 25 పైసల రివార్డ్ నగదు రూపంలో ఇవ్వబడుతుందా లేదా చెక్కు రూపంలో ఇవ్వబడుతుందా అని ఒకరు చమత్కరించారు. మరోకరు మాట్లాడుతూ ఈ నిందితుడి అనుచరులు కూడా మీపై పోలీసులు ఎంత రివార్డు ప్రకటించారు అని అడగలేరని కామెంట్ చేశారు. మరొకరు రివార్డ్ ను అందుకున్న వారి ఇంటిపై %జుణ% దాడులు చేస్తారా అని కామెంట్ చేయగా.. ఇంకొకరు రివార్డ్ డబ్బును చూసిన తర్వాత.. ఈ నిందుతుడు లొంగిపోతాడు లేదా ఆత్మహత్య చేసుకుంటాడా అంటూ వ్యాఖ్యానించారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం19 నవంబర్ 2024

## పోగుల లత న్యాయ పోరాట కమిటి ఏర్పాటు



**జగిత్యాల బ్యూరో ( మన వెలుగు ) నవంబర్ 18 :**ఇటీవల వరకట్నపు హత్యకు గురైన "పోగుల లత పేరుతో న్యాయ పోరాట కమిటీని" ఏర్పాటు చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల లత నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట గ్రామంలో హత్య కు గురి అయిన విషయం అందరికీ తెలిసిందే. ఇక నుండై నా ఇలాంటి వరకట్నపు హత్యలు, వేధింపులు, హింసలు జరుగ కూడదని ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు ఏకమై ఈ కమిటీని నియామకం చేయడం జరిగింది.పోగుల లత న్యాయ పోరాట కమిటి కన్వీనర్ గా ఐద్వా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గా పని చేస్తున్న వెల్గొండ పద్మ ను నియమించారు. చైతన్య మహిళా సంఘం ప్రతినిధులు కే.శ్రీదేవి, వొటార్కర్ శ్రీదేవి, హక్కుల సంఘాల ప్రతినిధులు అయిన అరిగెల పద్మ, పుల్ల సుచరిత, సుశీల తో పాటు మృతురాలి తల్లి పోగుల మల్లేశ్వరి లను కో - కన్వీనర్లు గా నియమించారు. ఈ కమిటి పోగుల లత న్యాయ పోరాట కమిటిగా పని చేస్తూ, ఆమె హత్య పట్ల చట్టపరంగా సరైన న్యాయం జరిగేంత వరకు ఉద్యమాలు, ఆందోళనలు చేపట్టాలని ఈ సంద ర్భంగా నిర్ణయించారు. త్వరలో సరైన ప్రణాళికతో కార్యా చరణ ప్రారంభం చేస్తామని ప్రకటించారు. జగిత్యాల జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో వరకట్నపు హత్యలు, హింసలు, వేధింపులు, మహిళలపై గృహ హింసలు, దాడులు జరుగకుండా ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టా లని ఈ కమిటీతో పాటు హాజరైన ప్రజా సంఘాల ప్రతి నిధులు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ గా ప్రేమ్ దాస్

### చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ నియామక పత్రం అందజేత



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్‌గా ధరావత్ ప్రేమ్ దాస్ నాయక్ నియామకం పొందారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ మరియు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచడి శ్రీ హరి రావు సూచనల మేరకు ఈ నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ప్రకటించారు.ఈ నియామకం నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ప్రేమ్ దాస్ నాయక్ నియామక పత్రం అందుకున్న అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంగా శ్రమిస్తానని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా పలువురు నేతలు ప్రేమ్ దాస్ నాయక్‌కు అభినందనలు తెలియజేశారు. నియామ కంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు.

## ప్రెస్ క్లబ్ లో సిపిఐ ఎంఎల్ పార్టీలో చేరికలు




**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**సోమవారం నిర్మల్ పట్టణంలోని సిపిఐ ఎం ఎల్ కార్య కర్తలు సమావేశాన్ని నిర్వహించారు సమావేశానికి తెలంగాణ రాష్ట్ర నాయకులు ఎండి కాజా మోహినుద్దీన్ హాజరయ్యారు, న్యూ డెమోక్రసీ నాయకులు లక్ష్మణ్, సహదేవ్ తదితరులు పార్టీలో చేరారు వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, జిల్లాలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు రాష్ట్ర నాయకులు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు- శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే లో రాష్ట్రములోనే ములుగు జిల్లా 87.1 మొదటి స్థానం లో ఉంచినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా, మండల, గ్రామ అధికారులను సర్వేలో భాగస్వాములుగా ఉన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క.దేశ చరిత్రలోనే అపూర్వమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే తెలంగాణ సమాజపు సంక్లిష్టతకు, మౌలిక సమస్యలకు అద్దం పట్టేలా ఈ సర్వే జరుగుతుంది అని సమగ్ర కుటుంబ సర్వే ఇచ్చిన వాస్తవిక అంచనాలు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశన చేయడమే కాదు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలకమైన సూక్ష్మస్థాయి ప్రణాళికా రచనకు దోహదపడేవిగా ఉంటాయి అని నూతన రాష్ట్రంలో ప్రజలు ప్రధానంగా భూమి, నీరు, నీడ, ఉపాధుల కోసం తపిస్తున్నారని సర్వే నిగ్గు తెలుస్తుంది ఆ లక్ష్యాల సాధనకు అన్ని వర్గాలను కలుపుకొని సమష్టిగా కృషి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములు కావాలని మంత్రి సీతక్క పిలుపు నిచ్చారు.

# నమ్మించి వంచించిన నర్సింగరావు





## - మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్

**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 18 :**నర్సింగరావు నమ్మించి వంచించారని వేంపేట్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అన్నారు. గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో అన్నింట్లో ముందుండి పార్టీ కోసం అహర్నిశలూ పని చేసారు.స్వంత పనులు చేసుకోకుండా అప్పుడున్న బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎవ్వరు వచ్చినా ముందస్తు అరెస్టు ముందుగా ప్రవీణ్ నే చేసేవారు పోలీసులు,అలాగే చాలా అక్రమ కేసుల్లో ఇరుక్కుని ప్రస్తుతం కూడా కోర్టులకు హాజరావుతున్నాడు.దీనివల్ల ఆర్థికంగా ఏ స్వంత పనీ చేసుకోలేక ఆర్థికంగా, మానసికంగా చితికిపోయాడు. గత ఆరునెలలనుండి మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గోరుమంతుల ప్రవీణ్ నే నియమించను న్నారని బహిరంగంగానే ప్రకటించారు ఈ విషయం ప్రతీ ఒక్కరికీ తెలుసు, చైర్మన్ ఎవ్వరైనా వైస్ చైర్మన్ మాత్రం ప్రవీణ్ కే అని చెప్పారు.తీరా మొన్న ప్రకటించిన మార్కెట్ కమిటీ లో తనకు బదులు వేరే పేరు ఉండటం వల్ల చాలా బాధపడుతూ ఫోన్ చేస్తే సైతం ఓదార్చక పోగా వాట్సాప్ లలో బాధపడుతూ మెసేజ్ లు ఎందుకు పెట్టావ్ అని ఇలా అయితే కష్టం అని ఫోన్ పెట్టేశారని గోరుమంతుల ప్రవీణ్ కుమార్ సన్నిహితుల వద్ద చెప్పుకుంటూ చాలా బాధపడ్డా రని తెలుస్తుంది. ఇలా నమ్మిన కార్యకర్తను జువ్వాడి నర్సింగారావు నట్టేట ముంచారని .దీనివల్ల కోరుట్ల నియోజకవర్గంలోని ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు త్వరలోనే ఒకపెద్ద మీటింగ్ పెట్టుకుంటున్నా రని తెలిసిందని ప్రవీణ్ అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 18 :**ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు దరఖాస్తుల ను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్ర మంలో భాగంగా రెవిన్యూ శాఖ 13, పెన్షన్లు 2,ఇందిరమ్మ ఇళ్ల 1,ఉద్యోగ ఉపాధి కొరకు 1,ఇతర శాఖలకు సంబంధిం చినవి 9,మొత్తం 26 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జీ సంపత్ రావు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, విద్యుత్ శాఖ డిఈ ఇంచార్జి సదానందం, డి ఎ ఓ తేజోవతి,డి డబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో జూనియర్ కాలేజ్ మంజూరు



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**జగిత్యాల జిల్లా మెడిపల్లిలో జూనియర్ కళాశాల మంజూ రికి కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రజలు. వేము లవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేస్తూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసింది.గత ప్రభు త్వ హయాంలో జూనియర్ కళాశాల కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.. మేడిపల్లి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క ల గ్రామాల ప్రజలు జూనియర్ కళాశాల లేక అనేక ప్రాంతాలకు వెళ్లడం వలన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు దూర భారం తగ్గుతుందని ఆనాడు ఆది శ్రీనివాస్ అనేక పోరాటాలు చేశారు.కాగా గత శాసనసభ ఎన్నికల్లో తన ఎమ్మెల్యేగా గెలిపిస్తే మేడిపల్లి మండల కేంద్రానికి జూని యర్ కళాశాల మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూని యర్ కళాశాల మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.జూనియర్ కాలేజీ మంజూరు చేయడం పట్ల ప్రజలు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా జూని యర్ కళాశాల మంజూరికి కృషి చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.

# విలువల శిక్షణత కు మీడియా అకాడమీ చైర్మన్ నిర్ణయల పుణ్యం




**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 18 :**జర్నలిజం వృత్తి విలువల క్షీణతకు, పెడ ధోరణులకు జర్నలిస్టులకు ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న సంఘాల వైఫల్యం ప్రధాన కారణమని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తెలంగాణ శాఖ నేతలు పేర్కొన్నారు. బైంసాలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్, కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు.వారి మాటల్లో, జర్నలిజం వృత్తి అభివృద్ధి చెందేందుకు, విలువలను కాపాడేందుకు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించిన మీడియా అకాడమీ నాయకత్వం పెద్ద బాధ్యత వహించాల్సి ఉందని తెలిపారు. గ్రామీణ విలేకరుల దుస్థితి, స్థానిక పత్రికల బలహీన స్థితికి కూడా వారు కారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, వేతన భద్రత, శిక్షణ తరగతులు, అన్యాయాలపై గళం విప్పడం వంటి అంశాల్లో జర్నలిస్టులు చైతన్యవంతంగా ఉంటేనే ఈ వృత్తి విలువలు నిలబెట్టుకోవచ్చని డబ్ల్యూజేఐ నేతలు సూచించారు. స్థానిక పాత్రికేయుల తపనతో కార్యక్రమం విజయవంతమైంది.

# గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ కు ఓ న్యాయం



## తెలంగాణలోని మూసీ పునర్జీవానికి మరో న్యాయమా

**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 18 :**రాష్ట్ర ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంత ప్రజలపై కక్షపూరిత ధోరణి అవలంభిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ కు ఓ న్యాయం, తెలంగాణలోని మూసీ పునర్జీ వానికి మరో న్యాయమా అని అన్నారు. మూసీ ఉన్న ప్రాంతాల్లో ముగ్గురు బీజేపీ ఎంపీలు ఉన్నారు ఎప్పుడు వారి బాధలు పట్టించుకోలేదు మూసీ పరీవాహక ప్రజలు ప్రాంతాల్లో కలుషిత నీరు, గాలి మధ్య దుర్భర జీవితం గడుపుతున్నారని, నల్గొండ ప్రజల బాధలు తెలుసు కాబట్టే రేవంత్ రెడ్డి మూసీ పునర్జీవం చేయాలని భావిస్తు న్నారు. బీజేపీ ఎంపీలు ఒక్కొక్కరు ఒక్కోలా మాట్లాడుతు న్నారని,నమామి గంగే ను చూసి ప్రభుత్వం నేర్చుకోవాలని కిషన్ రెడ్డి అంటున్నాడు.. తెలంగాణలో మాత్రం మూసీ పునర్జీవానికి వ్యతిరేకించడం ఏంటని ప్రశ్నించారు. పదేళ్లు కేంద్రంలో ఉండి అనేక అవినీతి ఆరోపణలు ఉన్న కేసిఆర్, కేటీఆర్ ని కాపాడారు. బీజేపీ, బిఆర్ఎస్ రెండు ఒక్కటే.. మరో సారి కేటీఆర్ నీ కాపాడే ప్రయత్నం కిషన్ రెడ్డి చేస్తున్నారన్నారు,లగచర్ల లో కలెక్టర్ మీద దాడి అంటే మీకు అవమానం కదా లగ చర్ల దాడి నీ డైవర్ట్ చేసేందుకు కిషన్ రెడ్డి మూసీ నిద్ర పెట్టుకున్నారన్నారు, లక్ష యాభైవేల కోట్లు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లు అబద్ధపు ప్రచారం చేశారు. మూసీ ప్రక్షాలను డీపీఆర్ తయారు కాకుండనే అవినీతి జరిగిందని మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తే సిఎం రేవంత్ రెడ్డికి పేరోస్తుందని, బిఆర్ఎస్,బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారేతప్ప మరొకటి కాదన్నారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం19 నవంబర్ 2024

# అమాయకుల ఉసురు పోసుకోకు

అమాయకుల ఉసురు పోసుకోకు

## బేషరతుగా విడుదల చెయ్ రేవంత్



**నారాయణ పేట ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామం ఫార్మసిటీ అరెస్ట్ అయిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి బయలు దేరిన బీజేపీ ఎంపీ లు డీకే అరుణ, ఈటల రాజేందర్ ను పరిగి లో అరెస్ట్ చేశారు, ఈ సందర్భంగా ఎంపీ అరుణ మాట్లాడుతూ...అహంకారం వీడి అరెస్ట్ చేసినోళ్లను విడుదల చెయ్ రైతులను కన్నీళ్లు పెట్టించి నోళ్లు ఎవరూ బాగుపడలేదు నమ్మి గెలిపిస్తే జైల్లో పెడతావా..? భూములివ్వమంటే జైల్లో పెట్టి వేదిస్తారా, మిస్టర్ రేవంత్ రెడ్డి ఫార్మాపై నీకెందుకు ఇంత పంతం ఎవరికోసం అమాయక ప్రజలను ఇంతలా వేదిస్తున్నావో చెప్పాలి ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా సీఎం రేవంత్ సీఎం కొడంగల్ కు వాసి కాదు, వలస వచ్చారు, అందుకే వారి బాధలు తెలియడం లేదు మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారా. వెంటనే లగచర్ల బాధితు లను విడుదల చేయాలి ఫార్మా విషయంలో సీఎం పంథాలు కాదు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యం గతంలో పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయిండు, నీకూ అదేగతి ఖాయం మీరు అధికారంలోకి వచ్చిన 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్నారు ఇప్పటికే హైడ్రా పేరుతో మూసి ప్రజల ఉసురు కూడా పోసుకున్నావ్,గర్భిణీ స్త్రీ అని చూడకుండా వారి భర్తను అరెస్ట్ చేయడం ఎంత దారుణం సీఎం రేవంత్ ఇప్పటికైనా అహంకారం వీడాలి.. దమ్మంటే వారిని ఒప్పించి భూము లు తీసుకోండి లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూమ లు ఇవ్వబోమని 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారు బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారు రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకి రాకపోతే కలెక్టర్ ఒక్కరే గ్రామానికి ఎందుకు వెళ్లారు. వైఫల్యంతోనే ఈ ఘటన జరిగింది. సీఎం రరేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను బయ పెట్టారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పా రు. కన్వయ్ తో కలెక్టర్ వెళ్లడంతో ఎక్కడ మా భూములు పోతాయోనని గ్రామస్థులు తిరగబడ్డారు. అరెస్ట్ చేసిన వారిలో కాంగ్రెస్ వాళ్ళను వదిలేసి బీజేపీ అమాయక రైతులను అరెస్ట్ చేయడంలో ఆంతర్యం ఏంటి.లగచర్ల లో నాకు మెజారిటీ ఇచ్చారన్న కోపంతోనే ఈ అరెస్ట్ లు అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి . ఫార్మా బాధి తులకు న్యాయం జరిగే వరకు ఎంపీగా బీజేపీ తరపున అండగా ఉంటానని మాటిస్తున్నా, లగచర్ల ఘటన తర్వాత రాత్రి పోలీస్ లు దుర్మార్గంగా వ్యవహరించారు గ్రామాల్లోని రైతుల ఇళ్లలోకి వెళ్లి పోలీసులు ఇష్టం వచ్చిన ట్టు దాడులు చేస్తారా. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్ళని కలిసి మాట్లాడొచ్చు కదా. రైతులను ఒప్పించాల్సింది పోయి భయపెట్టి దాడులు చేయించి లాక్కుంటారా.ఏ పదవీ లేని సీఎం సోదరుడు లాగచర్లకు వెళ్ళవచ్చు కానీ ఆ నియోజకవర్గ ఎంపీగా నేను అక్కడికి వెళ్లకుండా అడ్డుకుంటారా. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటారా. మీరు సీఎం కావాలని ఓటేసి గెలిపించిన జనాలపై కక్ష కట్టారు,సీఎం సొంతం నియోజకవర్గంలో లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే అ విషయం బయటకు రావొద్దన్న భయం తోనే ఈ వ్యవహారాన్ని రాజకీయం చేస్తున్నారు కొడంగల్ ఎమ్మెల్యే గా నచ్చజెప్పాల్సింది పోయి.అ ప్రజల ను అరెస్ట్ చేయడం దుర్మార్గం ఇకపై ఇవన్నీ సాగవు సీఎం రేవంత్ అని ఘాటుగా విమర్శించారు.

# మహారాష్ట్ర బీజేపీ గెలుపు కోసం ఎమ్మెల్యే పవర్ ముమ్మర్ ప్రచారం



**ముథోల్ ( మన వెలుగు ) నవంబర్ 18 :**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం తెలంగాణ ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తమ వంతుగా ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఐదు రోజుల పాటు భోకర్, నయాగవ్ నియోజకవర్గాల్లో 50 గ్రామాల్లో పర్యటిస్తూ, ప్రజలను ఆకట్టుకున్నారు. తన మాతృభాష మరాఠీ కావడం వల్ల పటేల్ ప్రసంగాలు స్థానికుల హృదయాలను గెలుచుకున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చకపోవడం, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించారు. పటేల్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రచారం బీజేపీకి బలాన్ని చేకూర్చింది.ఇక సరిహద్దు గ్రామాల ప్రజలతో ప్రత్యేక అనుబంధం కలిగి ఉండటం పటేల్ కోసం బాగా పనిచేసింది. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో మమేకమై, నాయకులతో సంప్రదింపులు కొనసాగించారు. ఎమ్మెల్యే పర్యటించిన గ్రామాల్లో అధిక మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు.ఈ ప్రచారం మహారాష్ట్ర బీజేపీకి ఊతమిచ్చేలా మారగా, ముథోల్ నియోజకవర్గంలో ఈ విషయమై చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ నెల 20న జరిగే పోలింగ్ ద్వారా ఎన్నికల ఫలితాలు తేలనున్నాయి.

## రెండు రోజుల్లో ఉపాధ్యాయుడి నియామకం

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**కడెం మండలంలోని పండ్వాపూర్ తండా ఉపాధ్యాయు నికి విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు, ఆయన పాఠశాలలను సందర్శించారు ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రజెష్ నాయక్, సిపిఐ నాయకులు రమేష్ సమస్య ను డీఈఓ కు తెలిపారు పాఠశాలలో ఉపాధ్యాయుని నియమించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతామని ఆయన అన్నారు

## కుక్కల దాడిలో రెండు మేక మృతి



**ముథోల్ ( మన వెలుగు ) నవంబర్ 18 :**మండల కేంద్రమైన ముథోల్ లోని కొలిగల్లీలో సోమవారం కుక్కలు రెండు మేక ను దాడి చేసి చంపేశాయి.ఇంటి వద్ద దొడ్డిలో దాచి ఉంచిన మేక పై కుక్కలు దాడి చేయగా అవి అక్కడికక్కడే మృతి చెందాయి. మండల కేంద్రానికి చెందిన వరగంటి ప్రకాష్ రోజు వారి వృత్తిలో భాగంగా మేక ను ఇంటి ఆవరణలో వదిలాడు. దీంతో కుక్కలు వాటిపై దాడి చేయడంతో రెండు మేక మత్యువాత పడ్డాయి. సమాచారం తెలిసిన ప్రకాష్ మేక వద్దకు వచ్చి బోరున విలపించాడు. తమ రోజువారి బతుకుదెరువు అయినా మేక పై కుక్కలు దాడి చేసి తినడంతో బోరున విలపిస్తూ మృతి చెందిన మేక పిల్లల విలువ రూ.20 వేలు ఉంటుందని బాధితుడు ప్రకాష్ తెలిపారు. తమకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

## అబ్బో ఆరెంజ్!

ఏ కాలంలో కాసే పండ్లు ఆ కాలంలో తింటే మనం నాలుగు కాలాల పాటు ఆరోగ్యంగా ఉంటాం. అందులోనూ ఈ చలికాలంలో కాసే నారింజ పండ్లు నాలుగు రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. అవేంటో తెలుసుకుంటే వాటిని మరింత ప్రేమగా లాగించేయొచ్చు! ఏ కాలంలో కాసే పండ్లు ఆ కాలంలో తింటే మనం నాలుగు కాలాల పాటు ఆరోగ్యంగా ఉంటాం. అందులోనూ ఈ చలికాలంలో కాసే నారింజ పండ్లు నాలుగు రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. అవేంటో తెలుసుకుంటే వాటిని మరింత ప్రేమగా లాగించేయొచ్చు!విటమిన్-సి కావాలంటే నారింజలు తినాలి అన్నంతగా ఆ విటమిన్‌కు పేరు మోశాయీ పండ్లు. రోగనిరోధక శక్తిని పెంచి, గుండె జబ్బులు, క్యాన్సర్‌లాంటి వ్యాధుల నివారణకు తోడ్పడుతుందిది. శరీరం నిస్సారం కాకుండా కాపాడుతుంది. ఇందులోని హెస్పెరిడిన్ అనే ఫ్లేవనాయిడ్ రక్తపోటును నియంత్రిస్తూ, గుండె ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరిస్తుంది. నారిజెనిన్ అనే ఫ్లేవనాయిడ్ శరీరంలోని యాంటి ఆక్సిడెంట్ల స్థాయులను నియంత్రిస్తుంది.ఈ పండుకు నిండైన రంగును ఇచ్చే కెరాటినాయిడ్లు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి.నారింజల్లో అధిక మోతాదులో పీచులు దొరుకుతాయి. ఇవి మలబద్ధకాన్ని పోగొట్టి జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్థాయి.

## రోజూ ఒక కప్పు మందార పువ్వుల టీని తాగితే ఏం జరుగుతుందో తెలుసా..?



మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో మందార పువ్వు మొక్క కూడా ఒకటి. ఇవి అనేక రకాలు ఉంటాయి. అయితే ఒకే రెక్క కలిగిన ఎరుపు రంగు మందార పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మందార పువ్వులను ఎండబెట్టి వాటితో టీ తయారు చేసుకుని తాగవచ్చు. మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో మందార పువ్వు మొక్క కూడా ఒకటి. ఇవి అనేక రకాలు ఉంటాయి. అయితే ఒకే రెక్క కలిగిన ఎరుపు రంగు మందార పువ్వుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మందార పువ్వులను ఎండబెట్టి వాటితో టీ తయారు చేసుకుని తాగవచ్చు. ఈ విధంగా రోజూ తాగడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. మందార పువ్వుల టీని తాగితే తాజాగా అనిపిస్తుంది. ఈ పువ్వుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. కనుక ఈ పువ్వులతో టీ తయారు చేసి తాగితే మనకు అనేక పోషకాలు లభించడంతోపాటు అనేక రోగాలు కూడా నయమవుతాయి. మందార పువ్వుల టీని కనీసం రోజుకు 1 కప్పు అయినా తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు.మందార పువ్వుల టీలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని కణాలు డ్యామేజ్ అవకుండా కాపాడుతాయి. దీంతోపాటు వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల అధిక రక్తపోటు తగ్గుతుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు ఒక కప్పు మందార పువ్వుల టీని తాగితే సిస్టోలిక్, డయాస్టోలిక్ బీపీ తగ్గుతుంది. అందువల్ల మందార పువ్వుల టీ బీపీ రోగులకు ఎంతగానో మేలు చేస్తుందని చెప్పవచ్చు.మందార పువ్వుల టీని సేవించడం వల్ల కేవలం బీపీ తగ్గడం మాత్రమే కాదు కొలెస్ట్రాల్ లెవల్స్ కూడా తగ్గుతాయి. మన శరీరంలో రెండు రకాల కొలెస్ట్రాల్స్ ఉంటాయి. ఒకటి ఎల్‌డీఎల్. దీన్నే చెడు కొలెస్ట్రాల్ అంటారు. ఇంకొకటి హెచ్‌డీఎల్. దీన్ని మంచి కొలెస్ట్రాల్ అంటారు. మందార పువ్వుల టీని తాగితే ఎల్‌డీఎల్ తగ్గుతుంది. హెచ్‌డీఎల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మందార పువ్వుల టీని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. కాబట్టి ఈ టీని రోజూ సేవించాలి.మందార పువ్వుల టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి లివర్ లోని వ్యర్థాలను బయటకు పంపి డిటాక్స్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. తరచూ మందార పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌ను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షించుకోవచ్చు. దీంతో శరీరంలోని వ్యర్థాలను లివర్ మరింత సమర్థవంతంగా బయటకు పంపుతుంది. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. మందార పువ్వుల టీని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. దీంతోపాటు కడుపు ఉబ్బరం, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. మందార పువ్వుల టీలో లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. కనుక మలబద్దకం తగ్గుతుంది. రోజూ సుఖ విరేచనం అవుతుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 18 :**కూకట్పల్లి నియోజక వర్గంలోని కేపీజీపికి చెందిన హరిప్రియ లబ్ధిదారురాలికి 30,000 /వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కును కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో సోమవారం రోజున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, అస్లాం, మోయుద్దిన్, సుంకన్న, అరుణ్, నరసింహ యాదవ్, పల్లపు వేణు, రాజు పటేల్, ఆదిరెడ్డి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా నిలిచిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ



**కూకట్పల్లి (మన వెలుగు) నవంబర్ 18 :**అల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంటరి తల్లి,తండ్రుల (సింగిల్ పేరెంట్) గల విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సంస్థ అండగా నిలిచింది.సోమవారం పాఠశాలలోని పది మంది పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యులు స్కూలు ప్రధానోపాధ్యాయురాలు, రాధా పద్మజ కు అందజేశారు, కార్యక్రమాన్ని ఎనిమిది సంవత్స రాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ ను దాత సాయి సంజీవని జనరిక్ మెడికల్ వై.శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మోహన్, ఉపాధ్యాయు లు రామ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చేక్కుల పంపిణీ



**ముథోల్ ( మన వెలుగు ) నవంబర్ 18 :**బాసర మండలంలోని పెద్దిరెడ్డి గ్రామానికి చెందిన మైస్నాజి కొన్ని రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేని కారణంతో స్వర్గస్తులు అయ్యారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే సీఎం సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కు మస్నాజికి రూ,52, 500లు చంద్రబాయ్ కి రూ,32,500 చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల



**ముథోల్ ( మన వెలుగు ) నవంబర్ 18 :**డిసెంబర్ 1న హైదరాబాదులో జరగబోయే మహా గర్జన సభకు లోకేశ్వరం మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో మాలలు హాజరై సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటాల సమితి అధ్యక్షుడు శంకర్ చంద్రే కోరారు. లోకేశ్వరం తో పాటు మండలంలోని రాజుర ,బాగా పూర్, బామ్ని కె పిప్రి ,గ్రామాల్లో పోస్టర్ విడుదల చేశారు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 18 :**అక్రమ అరెస్టులతో గిరిజనుల ఉద్యమాలను ఆపలేరని గిరిజన జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ నాయక్ అన్నారు , సోమవారం లంబడా జేఏసీ చలో లగచర్ల కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కడెం మండలానికి చెందిన గిరిజన జెఏసి రాష్ట్ర నాయకులు భణావత్ సిద్ధార్థ నాయక్ ను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ప్రభుత్వం గిరిజనాలపై వేధింపులకు పాల్పడుతోందని అక్రమ అరెస్టులతో గిరిజనుల ఉద్యమాలు ఆపలేన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల పక్షం తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY
మంగళవారం19 నవంబర్ 2024

# ఆదమరిస్తే అలర్జీ!

**అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.**

### అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.



### 7 నుంచి 9 రకాలు

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

### 1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ొా%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

### 2. అలర్జిక్ రైనైటిస్

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

### 3. అలర్జిక్ సైనసైటిస్

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

### 4. అలర్జిక్ అర్టికేరియా

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

### 5. అలర్జిక్ కోలైటిస్

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

### ప్రధాన కారకాలు..

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.
బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

### చికిత్స విధానం

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

### యాంటీ ఐజీఈ థెరపీ

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

### ఔషధాలు

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

### కరోనా వ్యాక్సిన్ వల్ల

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

---



## ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ొా% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



---

## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.
దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్‌గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.